విద్యాభివృద్ధికి నూతన ఒరవడి

- సత్వర పరిష్కారమే లక్ష్యంగా 'మహబూబ్‌నగర్ విద్యానిధి'
- విద్య, పారిశ్రామిక వేత్తలు విరివిగా విరాళాలు అందించాలి
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 2: విద్యారంగంలో మహ బూబ్‌నగర్‌ను తెలంగా ణలోనే నెంబర్‌వన్‌గా ఉంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆనం ద్గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్‌తో కలిసి మాట్లాడారు. విద్యాలయాల్లో నెల కొన్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలనే లక్ష్యంగా 'మహబూ బ్‌నగర్ విద్యానిధి'ని ఏర్పాటు చేశామని తెలిపారు. దీనిని కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య ప్ర ణాళి అధికారి నిర్వహిస్తారన్నారు. విద్యాభివృద్ధికి నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ ఈ బృహత్తర కార్యక్రమం చేప ట్టామన్నారు. ప్రతినెలా రూ.లక్ష ఎమ్మెల్యే వేతనం నుంచి అందిస్తానని నాలుగేళ్లపాటు పద వీకాలం పూర్తయ్యే వరకు రూ.48లక్షలు అవుతాయని మొత్తం రూ.50ల క్షలు తాను ఈ నిధికి విరాళం అందిస్తున్నట్లు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాతో పోల్చుకుంటే విద్యా, ఉపాధి రంగాల్లో మహబూ బ్‌నగర్ వెనుక బడి ఉందన్నారు. అక్షరాస్యత పెరిగినట్లు కన్పిస్తున్నా.. అసలైన చదువు అందకుండా పోయిందన్నారు. మహ బూ బ్‌నగర్ మున్సిపాలిటీలో 2వార్డులకు ఒక లెర్నింగ్ సెంటర్ ఏర్పాటు చేసి ఎంఎస్సీ చేసిన యువత, విద్యార్థులతో 8, 9, 10విద్యార్థులకు ట్యూషన్ చెప్పిస్తామన్నారు. ప్రతి ఏడాది రూ.2కోట్ల నుంచి రూ.5కోట్ల వరకు దాతల నుంచి విరా ళాలు సేకరించి విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, క్రీడాకారులకు అవసర మైన సామగ్రి, నిరు పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత అందిస్తామన్నారు.

విరివిగా విరాళాలు అందించాలి

కలెక్టర్ ఆధ్వర్యంలో మహబూ బ్‌నగర్ కలెక్టరేట్‌లోని ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ విద్యానిధి అకౌంట్ నెం.43676342719, ఐఎ ఫ్ ఎస్‌సీ నెం.ఎస్‌బీఐఎన్0021102 ద్వారా మానవతా దృక్పథంతో విరాళాలు విరివిగా అందించాలని కోరారు. విద్యా ని ధి సమృద్ధి పరుస్తూ.. విద్యా భివృద్ధికి కృషిచేసే ఈ కార్యక్రమానికి పారిశ్రా మిక వేత్తలు, విద్యావేత్తలు, మానవతావాదులు, ఉద్యోగులు, ప్రతిఒక్కరూ తమ వంతు సాయంగా విరాళాలు ఇవ్వాలని కోరారు. జన్మదినాలు, పెళ్లి రోజులు వేడుకలు, ఇతర శుభకార్యాల్లో ఫ్లెక్సీలు, శాలువాలకు వెచ్చించే నిధులు సైతం ఈ నిధికి అందజేస్తే నిరు పేద విద్యార్థులు, క్రీడాకారులకు ఉప యుక్తం అవుతాయన్నారు.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దు

నా పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలెవరూ కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. వాటికి వెచ్చించే నిధులు మహబూ బ్‌నగర్ విద్యానిధికి అందించాలని కోరారు. కార్యక్రమాల్లో పీసీసీ ప్రధాన కార్యదర్శి వినో ద్‌కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కృషిచేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిరబోయి
- టీజీవో నూతన కార్యవర్గానికి అభినందన

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 2: జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఉద్యోగులు కృషిచేయాలని కలెక్టర్ విజ యేంది ర బోయి కోరారు. గురువారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో టీజీవో నూతన కార్యవర్గాన్ని అభినందించి ఆ సంఘం క్యాలెండర్–2025ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డారు. సమిష్టిగా, సేవా దృక్ప థంతో ముందుకు సాగుతూ అన్నిరంగాల్లో జిల్లాను ప్రగతిపథంలో నడించాలని కోరారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా, ప్రణా ళికాబద్ధంగా ముందుకు వెళ్దామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయురా రోగ్యాలు, అష్టై శ్వర్యాలతో విలసిల్లాలని, సమాజ శ్రేయ స్సులో భాగంగా అనుకున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకు నేలా చూడాలన్నారు. జిల్లాను మరింత సుసంపన్నం చేసేందుకు కలిసికట్టుగా కృషిచేద్దామని పేర్కొన్నారు. అనంతరం టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బీ అతి థిగృహంలో నాయకులు కేక్ కట్‌చేసి నూతన కార్యవర్గాన్ని అభినందించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, డీఎం హెచ్‌వో కృష్ణ, డీఎండబ్ల్యూవో శంకరాచారి, టీజీవో రాష్ట్ర ఉపాధ్య క్షుడు రామకృష్ణగౌడ్, టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజ యేకుమార్, కార్యదర్శి వరప్రసాద్, అసోసియేట్ అధ్య క్షుడు రవీందర్, యాద గిరి, కోశా ధికారి టైటస్‌పాల్, ఉపాధ్యక్షులు శ్రీను గౌడ్, రాంపాల్, సంధ్య, డా.శివరాజ్, బాలుయాదవ్, తానాజీ, సంయుక్త కార్యదర్శులు ముర ళీధర్, నరేశ్, స్వాతి, జాకీర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాధర్, ప్రచార కార్యదర్శి జగ దీశ్‌కుమార్, కార్యాలయ కార్యదర్శి జగ న్మోహన్‌రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీజీవో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు

నేటినుంచి బ్రహ్మోత్సవాలు

నవా బ్‌పేట, జనవరి 2: మండలంలోని ఫత్తేపూర్ అమ్మవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు ఉత్సవాలను ఉంటాయని వివరించారు. 3వ తేదీన అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ, గణపతి పూజ, కలశస్థాపన, ధ్వజారోహణం, 4న అమ్మవారికి విశేషపూజలు, అభిషేకం, అలంకరణ, 5న కవచ ధారణం, పూజా కైంకర్యములు, 6న అగ్నిస్థాపనం, చండీ హోమం, పూర్ణాహుతి, రథోత్సవం(తేరు) 7న శక టోత్సవం, బోనాలు, జాతర ముగింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

రేపు జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు

మక్తల్, జనవరి 2: తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యు కేషన్, స్కూల్ గేమ్స్ సెక్రటరీ రామిరెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 4న తేదీన సైక్లింగ్ పోటీలను నిర్వ హిస్తున్నట్లు జిల్లా సైక్లింగ్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం గురువారం ప్రకటనలో తెలిపారు. స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఆదేశాల మేరకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో 14ఏండ్లలోపు బాల, బాలికలకు 10 కిలోమీటర్ల సైక్లింగ్ పోటీలు నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనేవారు 2011 నుంచి 2013 మధ్య జన్మించి ఉండాలని సూచించారు. 17ఏండ్లలోపు బాల, బాలికలకు సైతం పోటీలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన బాల,బాలికలను ఈనెల 6నుంచి 8వ తేదీ వరకు హైదరాబాద్ కీసరలో నిర్వహించే రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనేవారు ఒరి జినల్ బోనఫైడ్, పదో తరగతి మెమో, ఆధార్‌కార్డుతోపాటు సొంత సైకిల్, హెల్మెట్ వెంట తీసుకురావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 7702713139 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

డీపీఆర్వో కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

నారాయ ణపేట టౌన్, జనవరి 2 : పట్ట ణంలోని డీపీఆర్వో కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరు పుకొన్నారు. ఈ సందర్భంగా డీపీఆర్వో రషీద్ కేక్‌కట్ చేసి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి అబ్దుల్ ఖలీల్ ఆధ్వర్యంలో జిల్లాలోని వసతి గృహాల వార్డెన్లు కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ బేన్ షాలంను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ముడుమాల పాఠశాలలో..

కృష్ణ, జనవరి 2: మండలంలోని ముడుమాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ (ప్రాజెక్టు వర్క్)లో నైపుణ్యాలు పెంపొందించే విధానం, 3వ, 4వ, 5వ తరగతి విద్యార్థులు వారి ఇంట్లో ఉన్న పాత పెండ్లిపత్రికలను ఉపయోగించి చేసిన నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డులను గురువారం పాఠశాల ఆవరణలో తరగతి వారీగా ప్రదర్శించి ఉపాధ్యా యులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. విద్యార్థులను క్లాస్ టీచర్లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శేఖర్, ఉపా ధ్యాయులు భారతి, రవికుమార్, ఆస్మా ని షాత్ వలం టీర్లు శ్రావణి, సోఫి తదితరులు పాల్గొన్నారు.

గ్రీటింగ్ కార్డులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పీయూ ఖ్యాతి మరింత ఇనుమడించాలి

- వీసీ జీఎన్.శ్రీనివాస్

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 2: పీయూ ఖ్యాతి మరింత ఇనుమడింపజేయాలని పాలమూరు యూనివర్సిటీ వీసీ జీఎన్.శ్రీనివాస్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం పీయూలో వీసీ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్పకు బోధన, బోధన సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడారు. నూతన సంవత్సరంలో పరి శోధనలకు పెద్దపీట వేయాలని కోరారు. సిబ్బంది సమిష్టిగా ముందుకు సాగుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషిచే యాలని సూచించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నియంత్రించొచ్చు

- ఎంవీఐ రఘు కుమార్

మహ బూబ్‌నగర్, జనవరి 2: ప్రతిఒక్క వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవని మహబూబ్‌నగర్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ రఘుకుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా రైల్వేస్టేషన్ ఆవర ణలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ.. ప్రమాదాలను అరికట్టడం, వాహనాలు నడపడం, అతి వేగం వల్ల దుష్పరి ణామాలపై తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన తర్వాత ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందనే అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందకు ఇంకా పర్యవేక్షణ పెంచి ప్రమాదాలు తగ్గించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ప్రధానంగా తెల్లవారు జామున, రాత్రి వేళల్లో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. రోడ్లు గుంతలమయంగా ఉండడం కూడా దీనికి ఒక కారణమే, అతి వేగం, మద్యం తాగి వాహనాలు నడపడం కారణంగా ప్రమాదాలు జరుగు తున్నాయని తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకు నే దుకు అవకాశం ఉండదన్నారు. సమావేశంలో ఆటో యూని యన్ నాయకులు రాములుయాదవ్, ఆర్టీఏ సిబ్బంది ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ రఘుకుమార్

డ్రైనేజీ పనులు ప్రారంభం

జడ్చర్ల, జనవరి 2: మున్సిపాలిటీలోని 17వ వార్డు శాంతినగర్ కాల నీలో నిర్మి స్తున్న డ్రైనేజీ పనులను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత ప్రారంభించారు. కాలనీలో 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.4ల క్షలతో డ్రైనేజీ పనులు చేపట్టినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. మున్సిపాలిటీలో మురుగుకాల్వలు లేని దగ్గర, పూర్తిగా దెబ్బతిన్న వాటి స్థానంలో కొత్తగా డ్రైనేజీలను నిర్మి స్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ చైతన్య, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, నిజాం, జయమ్మ, కవిత, శశికళ, శాంతమ్మ, ఇందిర, యాదమ్మ తదితరులు ఉన్నారు.

పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత

వైద్యాధికారులకు సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ఊట్కూర్, జనవరి 2: గర్భిణులు, బాలింతలకు సంబంధించిన వైద్య పరీక్షలు, పెండింగ్ వ్యాధి నిరోధక టీకాలను ఎప్ప టికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ దవా ఖానను ఆకస్మిక తనిఖీ చేశారు. గర్భిణుల నమో దును వంద శాతం సాధించాలని ఏఎన్ఎంలను ఆదేశించారు. ఆరోగ్య శాఖ సేవలను నిరంతరం పర్య వేక్షించాలని పీహెచ్‌సీ వైద్యురాలు సంతోషి, భవానీ, ఎంపీహె చ్‌ఈవో విజయకుమార్‌కు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నర్సింహులు, నాగమ్మ, రాజశ్రీ, గోవిందమ్మ, కవిత పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 2: పీఆర్ టీయూ–టీఎస్ సంఘం క్యాలెండర్‌ను మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆనం ద్గౌడ్, పీఆ ర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మదన్ మోహన్ యాదవ్, సుధాకర్ రెడ్డి, సంఘం నాయకులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. పీఆర్టీయూ మాజీ అధ్యక్షుడు గట్టువెంక టరెడ్డి, నాయకులు గోపాల్‌నాయక్, రఘురాంరెడ్డి, అతర్ అహ్మద్, తిమ్మారెడ్డి, జైపాల్‌రెడ్డి, అశ్విని చంద్రశేఖర్, రేవతి, సావిత్రి, రజిత, ఎల్లయ్య, గోపికాం తరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసాక్షి పత్రిక..

కృష్ణ, జనవరి 2: మండల కేంద్రంలో ప్రజాసాక్షి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఎస్సై నవీద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తపస్ ఆధ్వర్యంలో..

నవా బ్‌పేట, జనవరి 2: తపస్ 2025 సంవత్సరానికి సంబం ధించిన క్యాలెండర్‌ను గురువారం ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఎంఈవో నాగ్యానాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీహె చ్‌ఎం వేణుగోపాల్, తపస్ సంఘం బాధ్యులు సుధీర్, ప్రకాశ్, శ్రీనివాస్, మణికుమార్, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేటరూరల్, జనవరి 2 : పేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో గురువారం తపస్ క్యాలెండర్‌ను పేట డీఈవో గోవిందరాజులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నర్సింహ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంవో విద్యాసాగర్, సెక్టోరల్ అధికారులు నాగార్జునరెడ్డి, రాజేం ద్రకుమార్, ఎంఈవోలు బాలాజీ, బాల కిష్టప్ప, రామచం ద్రచారి, కృష్ణారెడ్డి, వంకరయ్య, శేఖర్ రెడ్డి, తపస్ నాయకులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పేట డీఈవో

నూతన ఏడాదిలో మంచి జరగాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి

మాట్లాడుతున్న జిల్లా కోర్టు ప్రధాన జడ్జి పాపిరెడ్డి

మమబూ బ్‌నగర్, జనవరి 2: నూతన సంవత్సర 2025లో ప్రతిఒక్కరికీ మంచి జరగాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మహ బూబ్‌నగర్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి ఆభిప్రాయపడ్డారు. న్యాయవాదుల ముఖాముఖీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతి థిగా హాజరై మాట్లా డారు. ఈ సందర్భంగా న్యాయవా దుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం కేక్‌ను కేట్ కట్ చేశారు. సుదర్శన్ రెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తికి కేక్ తిని పిం చారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ప్రతి ఒక్కరూ ఆయురా రోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. న్యాయవాదులు విధులపై అంకిత భావంతో ఉంటూ విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్జీలు రాధిక , శారదా దేవి, శ్రీదేవి, మమతారెడ్డి, నిహారిక జూటూర్, రవిశంకర్, మునావర్ హుస్సేన్, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర, న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి, రమ్యా ద్గౌడ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికుల్లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

మాట్లాడుతున్న డీఎస్పీ లింగయ్య

నారాయ ణపేట, జనవరి 2 : జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు వివిధ శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేసి బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని డీఎస్పీ లింగయ్య ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఈనెల 31 వరకు నిర్వహించే ఆప రేషన్ స్మైల్ 11 కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లా డారు. ఆపరేషన్ స్మైల్ 11లో తప్పిపో యిన పిల్లలను గుర్తించడం, బాల కార్మికులుగా పనిచేస్తున్న చిన్నారుల సమస్యలు పరిష్కరిం చడం, అక్రమ రవాణాకు గురైన చిన్నారులను రక్షించి పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు మురళి, సునీత, డీఈవో గోవిందరాజులు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయిస్తే విజయం



నైపుణ్యాలను అభ్యసిస్తున్న కళాశాల విద్యార్థులు

మహ్మదాబాద్, జనవరి 2: ఒత్తిడిని జయిస్తే సునాయసంగా విజయం సాధిం చవచ్చని హార్ట్ ఫుల్నెస్ ఎడ్యుకేషన్ ట్రస్టు ప్రతినిధులు రాఘవేందర్, సురేశ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం తెలంగాణ ఇంట ర్మీడియట్ బోర్డు, హార్ట్‌ఫుల్నెస్ ఎడ్యు కేషన్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో హెల్ప్ రెండో దశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మానసిక ఒత్తిడిని తగ్గించుకునే నైపుణ్యాలను విద్యార్థులకు వివరించారు. యోగ, ధ్యానంతో మానసిక ప్రశాంతత పొందడంతోపాటు సంతో షకర జీవితం పొందడంతోపాటు పరీక్షల్లో మంచి ఫలితాలను రాబట్టవచ్చన్నారు. మనసును శుభ్రపరుచుకోవడమనే నైపుణ్యాన్ని విద్యార్థులు అభ్యసించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్, అధ్యాపకులు బాబురావు, ఖాజా నిజాముద్దీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మద్యంతాగి నడిపితే జరిమానా, జైలుశిక్ష

బాలానగర్, జనవరి 2: కొత్తచట్టాల ప్రకారం ఇకపై మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతోపాటు జైలుశిక్ష విధించనున్నట్లు ఎస్సై తిరుపాజీ హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డిసెంబర్ 31న రాత్రి మద్యం తాగి బండి నడిపిన 12 మందిపై కేసులు నమోదు చేయగా.. గురువారం వారిని కోర్టులో హాజరు పరచినట్లు తెలిపారు. మొదటి అపరాధంగా పరిగణించి వారికి కోర్టు జరిమానాలు విధించినట్లు తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్సులు లేని వారికి అత్యధిక జరిమానాలు విధించినట్లు పేర్కొన్నారు. ఇకపై మద్యం తాగి వాహనాలు నడిపితే రూ.10వేల జరిమానాతోపాటు మూడు నెలలు జైలుశిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు.

అభివృద్ధిలో ముందువరుసలో నిలబెడుతాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, జనవరి 2: అ భివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి మండలాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిల బెడు తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండలకేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో రూ.10ల క్షలతో నిర్మించిన అంబేద్కర్ కళాభవనాన్ని గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అంబేద్కర్ సంఘం మండలాధ్య క్షుడు శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డారు. మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తి పోతల సర్వే పూర్తయ్యిందని తెలిపారు. మొదటి విడుతగా రూ.300 కోట్లతో గ్రీన్ ట్రిబ్యునల్ ద్వారా పనుల ప్రారంభానికి ఈనెల చివరి వారంలో సీఎంను ఆహ్వానించి పనులను ప్రారంభిస్తామని చెప్పారు. సరస్వతీ పుత్రులకు నిలయమైన ఊట్కూర్ మండలానికి సాగునీటి వనరులను అందించి అన్నపూర్ణగా ఖ్యాతిని పొందే దుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రశాం త్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకా శ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాల పరిశీలనకు..

మక్తల్, జనవరి 2: మండలంలోని ముంపునకు గురైన పునరావాస గ్రామాల పర్యటనతోపాటు మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరు కానున్నట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. సమా వేశంలో బాలకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, అనిల్‌కుమార్, రవికుమార్, రాజేందర్‌తోపాటు తదితరులు ఉన్నారు.

ఘనంగా మాజీ ఎంపీ మన్నె జన్మదిన వేడుకలు

నవాబ్‌పేటలో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

నవాబ్‌పేట, జనవరి 2: మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయ ఆవరణలో గురువారం మాజీ ఎంపీ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మన్నె శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబురాలు నిర్వ హించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శీనయ్య, నాయకులు ప్రతాప్, గోపాల్ గౌడ్, తాహేర్, రవి, శ్రీను, పురు షోత్తం, అంజయ్య, గోపాల్‌రెడ్డి, ఫయాజ్, రాంరెడ్డి, గిరి, నర్సిం హులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లోనూ ప్రభుత్వ భూములు కాపాడాలి

మాట్లాడుతున్న యుగంధర్‌గౌడ్

మూసా పేట(అ డ్డాకుల), జనవరి 2: హైడ్రా పేరుతో హైదరా బాద్‌లో చెరువులు, కుంటలు, కాల్వల్లో నిర్మించిన పెద్దపెద్ద కట్టడాలను కూల్చుతున్న అధికారులు పల్లెల్లోనూ ఆక్ర మించిన ప్రభుత్వ భూములను కాపా డాలని బీసీ పొలి టికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. అడ్డాకుల మండలంలోని బలీదుపల్లిలో గురువారం స్ప్రింగ్ ఎనర్జీ ప్రైవేట్ సోలార్ పరిశ్రమ ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ పరిశ్రమ యాజమాన్యం బఫర్ జోన్‌లు ప్రాంతం, కుంటలు, ప్రభుత్వ భూమిలో కూడా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం నుంచి అక్రమ సంపాదన చేసుకుంటున్నట్లు ఆరో పించారు. గ్రీన్ ఎనర్జీ పేరుతో నిబంధనలు ఉల్లంఘన జరి గిందన్నారు. కార్య క్రమంలో వనం తిరుపతయ్య యాదవ్, వీవీగౌడ్, అంజన్న యాదవ్, మహేందర్, రాఘ వేందర్ గౌడ్ రమేశ్ పాల్గొన్నారు.

24వ రోజుకు ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె

- అమరవీరుల స్తూపానికి నివాళి

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 2: న్యాయ మైన డిమాండ్ల సాధనలో భాగంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో చేప ట్టిన సమ్మె గురువారం 24వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు దీక్షా శిబిరం నుంచి అమర వీరుల స్తూపం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం అమరువీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్య క్షుడు శ్రీనివా సులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి మా బాధను అర్థం చేసుకోవాలని కోరారు. 24రో జులుగా సమ్మె చేస్తున్నా.. ఏ మాత్రం స్పందించక పోవడం ఉద్యోగులను తీవ్ర ఆవేదన, ఆందో ళనకు గురి చేస్తోందన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి యాద గిరి, వర్కింగ్ ప్రెసి డెంట్ ఖాజా మైనొద్దీన్, కోశాధికారి ఎండీ.ఇక్రమ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పే స్కేల్ హామీ నిలబెట్టుకోవాలి

నారాయణపేట టౌన్, జనవరి 2 : సీఎం రేవంత్‌రెడ్డి పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన ఉద్యోగ భద్రత, పే స్కేల్ హామీని నిల బెట్టు కోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రా మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాల్‌రాం డిమాండ్ చేశారు. పట్ట ణంలోని మున్సిపల్ పార్క్ వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లా డారు. 22 రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు నిరవ ధిక సమ్మె చేపడు తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూ టీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివరాములు, వెంకటస్వామి, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

పాలమూరులో నినాదాలు చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

నారాయణపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు